# కుట్ర కేసు

## 1

మేజస్ట్రేట్ వీరభద్రరావు కోర్టులో తన సీటులో స్థిరపడి తలెత్తి చూశాడు. వీరభద్రరావు అందమైన విగ్రహం, ఆ దుస్తులూ హోదా మరింత వన్నె తెచ్చాయి. అందమైన చిక్కని నల్లని జుట్టు చక్కగా సంస్కరింపబడినది ఆకర్షిస్తుంది. ఆఫీసర్ మొహం పెట్టి, నవ్వు దాచాడు. నేరస్థుల్ని బోనులో నిలబెట్టారప్పుడే.

బోను నిండిపోయిందే. వీరంతా నేరస్థులేనా? నేరాలు గణనీయంగా పెరిగిపోతున్నాయన్న మాట. గ్రాఫ్ గీయిస్తే యింకా బాగా తేలికగా తెలిసిపోతుంది. గ్రాఫ్ గోడకు వేలాడదీయించాలి అనుకున్నాడు.

నిలబడి వున్న కోర్టువారు కూచున్నారు. పోలీసు శాఖవారు అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ కొట్టి చేయి లాఠీ మీదకి పోనిచ్చారు. హెడ్ కానిస్టేబుల్ రొమ్ము విరుచుకు నిలబడ్డాడు.

పెండింగ్‌లో వున్న కేసులు గాక, తాజా కేసులూ లెక్కకు మిక్కిలి అయినాయి సార్! అన్నీ సాల్వ్ చేయాలి అని ఆర్డరిచ్చారు. అందుకని మీరు వర్క్ మొదలెట్టేందుకు ముందస్తుగానే నేరస్తుల్ని బోనెక్కించాం సార్! సారీ.

ఇది కుట్ర కేసు సార్! తెల్లవారు మనకు పాలకులుగా ఉండగా, మీరట్ కుట్రకేసు, ఢిల్లీ కుట్రకేసు అనే పేర్లతో విచారణకు వచ్చేవి పేపర్లో వివరాలు పడేవి. అప్పుడు రివల్యూషనరీస్‌నీ, దేశభక్తులనీ అరెస్ట్ చేసి పట్టుకొచ్చేవారు.

శిక్షలు వేసేది పాలకులే, ఇప్పుడు మతానికీ, సమాజానికీ భిన్నంగా రివల్యూషన్ తెచ్చి, పెరిమెనీ, విందూ లేకుండా గర్భవతి అయి, పట్టుబడతానని, పట్టుకుంటారని, శిక్ష వేస్తారని, వెలి అనే శిక్ష దారుణమైందే, అర్రై లాగా వుంటుందని తెలిసి మాయమైంది, ఇన్వెస్టిగేట్ చేస్తే కొంతమంది వల్ల తెలిసిన దేమనగా, సంఘాన్నెదిరించినామె తానే మాయం గాలేదు నేరస్థులే మాయం చేశారు, ఫౌల్ ప్లే, చంపారో కాల్చారో పాతే శారో తెలియటం లేదన్నారు, స్త్రీ శక్తి సమితి వారు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ చేసి గర్భిణి తన గర్భంతో సహా గాలిలోకి యెగిరి పోలేదు గదా, టార్చర్ చేసి నిజం చెప్పకుండా చేయాలని చూచారు సంఘవిద్రోహశక్తులు అన్నారు, నారు పోయి మానవ హక్కులకోసం. సమాజహితం కోరేవారితోనూ చెప్పి చర్య తీసుకుని గర్భిణికి తాను గర్భవతి అయే హక్కున్నదని నిరూపించమన్నారు, వయస్సు మళ్ళిన యెముకలు కుళ్ళిన సోమరులారా అని పాడుతూ చంకన చంటిబిడ్డలతో సహా ర్యాలీ నడిపాడు, చక్రాకారంలో నిలబడి రాకపోకలాపేశారు, వధువు మేజరు కనక సరి అయిన వాడందగానే వెడ్డింగ్ జరుపుకునే హక్కున్న దన్నారు, కాని వరుడండక టక్కరి దొంగలాగా నవ్వుతూ వెడ్డింగ్ కాకుండా చూడగలిగాడు గనక, వరునకూ యీ కుట్రలో భాగమున్నట్లు కూపీదారులు కూపీ లాగగలిగారు, ప్రెగ్నెంట్ వుమన్ యేమైందీ తెలియలేదు గనక కేసు మీ ముందుకు తేవాల్సి వచ్చింది, మూడు జిల్లాలు జల్లెడ పట్టాము, కూపీదారుల సాయమూ లభించింది, స్త్రీల హక్కులకై పోరాడేవారూ చేయూత యిచ్చారు, అనవసరంగా జోక్యం కలుగజేసుకునే వారూ మాతో చేయి కలిపారు, అంజనం వేసి నేరస్థులను చూపి

వారు వినోదం కోసం కొంతమందిని పట్టించారు, గాసిప్ మాంగర్స్ సాయంతోనూ, పొంచుండి వినేవారి సాయంతోనూ చిలక జోస్యం గూడా జతపరిచి, వీరిని పట్టగలిగాము వారంట్లు సప్లై అవుతున్నాయి, అందాకా రిమాండులో దాచివుంచి, వారి ఆచారాలకు భంగం కలగకుండా కాపాడాము, మీరు యీ ఆఫీసులో కొత్తగా ఛార్జ్ తీసుకున్న వారు గనక, యీ నోదంతా చెప్పాల్సి వచ్చింది, ఇది ప్రిలిమినరీ హియరింగ్‌గా భావించాలి, విచారణ జరిపి, తగిన శిక్షలు విధిస్తే, అవి అమలు చేయటానికి మళ్ళా శ్రమిస్తాము, మా శ్రమకు తగిన ఆనందం పొందాలని వువ్విళ్ళూరుతున్నాము అని సెల్యూట్ కొట్టాడు.

ఒక న్యాయవాది ముందుకు వచ్చి పెన్సిల్ వున్న చేతితో చూపాడు, వీరు వాదులూ, వీరు ప్రతివాదులూ యువరావర్, ప్రతివాదులలో ముద్దాయి వున్నాడు, ముద్దాయిని గుర్తుపట్టటం తేలిక యువరానర్, తక్కినవాళ్ళు సమయానుకూలంగా ముఖకవళికలు మారుస్తుంటే, ముద్దాయి మాత్రం ఇహిహీ అని యికిలిస్తు వుంటాడు, సరిగా నిలబడక అలవాటు ప్రకారం ఒక కాలాడిస్తు వుంటాడు అన్నాడు.

మాజిస్ట్రేట్, న్యాయవాదిని మందలించాడు, "కోర్టులో వ్యక్తి దూషణచేయరాదు, నేరనిరూపణే చేయాలి కారెక్టర్ యెస్పాసినేషన్ చేయరాదు,

లాయరు తన స్థానంలో కూచుని గొణుక్కున్నాడు,

ఉన్నమాటంటే వులుకెందుకు? వ్యక్తిదూషణా యెస్పాసినేషణ యెక్కడచేశాను, గుర్తింపుకోసం చెప్పాను, నాకు వాడి

మీదివగా? నాకేంవని దూషణకి దిగటానికీ, వాళ్ళపనులు బాగున్నాయా, పెండింగ్‌లో నాతల వెంట్రుకలన్ని కేసులుండగా, వీళ్ళువేసిన వీధిభాగవతం చూడటానికే సాక్షులు వెళ్లారు, సాక్షులందక అవస్థ అయింది, ఒక్క అమ్మాయి మీదికి యింత మంది దాడి చేయాలా? సిగ్గులేదూ? వియ్యపురాళ్లిద్దరూ ద్వంద్వయుద్ధం చేస్తే బలాబలాలు తేలేవి, ఇద్దరినాలుకలూ పదునైనవే ఇద్దరికీమాటల యీటెలు విసరటం చేతనౌను, తల వంచిచేతుల మీదుంచాడు లాయరు.

స్త్రీలకు గౌరవమివ్వాలి గనక మొదట వరుని తల్లిని వలమూపొడుగూ వుండి హుందాగా కనబడే ఆమెని, కుర్చీలో కూచోమని ముందుకు జరిపారు సనాతనిష్టుమేకప్ వయస్సు డెబ్భై, ప్రమాణం చేయమని రామాయణం యెదుటవుంచారు, రామాయణం మీదచేయివుంచి.

నిజమే చెపుతాను. అన్నది,

యేమని చెప్పకుంటావమ్మా, తంతు యెందుకాగిపోయింది, చూలాలు నిశ్శబ్దనిశీధిలో యెలా కలిసిపోయింది, నీకెంతవరకు యిందులో భాగమున్నది దోషివా? ర్దోషివా చెప్పుకోవాలి ప్రాసిక్యూటర్ యిటూ అటూ తిరుగుతూ మధ్యమధ్య ఆమెని చూస్తూ అన్నాడు. పేరు పరాశర్,

కూచిపూడి కళాకారిణి లాగావున్నది. కాశిబోసికట్టిన పట్టుచీరా వట్టిరైకా చేతులకు మందపాటి బంగారు మురుగులు మెరిసేవీ, రవ్వలందుద్దులూ, ముక్కుపుడకా రూపాయంత కుంకుమబొట్టూ, వేలుముడేసివజుట్టూ, వాకసలేమీ తెలీయదు, మా ఘనుడు

నాతోయేమీ చెప్పలేదు. బుంగమూతి పెట్టి తలవంచి పైకి చూసింది, యెదురుగా బోనులోని వారు కంటబడ్డారు,

యెదురుగా బోనులోవున్నా వియ్యమందని ఆలు తన పిరమిడ్ లాగా వున్న వెండికిరీటాన్ని సరిగా పికిదిద్దుకుంటూ, లాయర్‌లాగా తలాడిస్తూ తర్జని ఆడిస్తూ క్రాసెగ్జామినేషన్ బోనులోనించే చేసింది,

అంతనంగనాచివా తుంగబుర్రవా? యేమీతెలియక పోతే, నీతోయేమి నీఘనుడు చెప్పివుండకపోతే, యెందుకు యీగిచేసి, ఒట్ల పరంపర విసిరి, గూండాలను ప్రోత్సహించావు, నీవారు గూండాలూ ధగ్గులు, పిండారీలూ. వాళ్లే పేలారు పేలుడు కాయలల్లే. నీవు రామాయణంమీద చేయి పెట్టి ప్రమాణం చేసి అసత్యమాడుతున్నావు. భావిబొడ్డుమీద నిలబడి, తంతుజరిపుకున్నావంటే బావిలోదూకుతాను, చాలా నీళ్లున్నాయి. లోతుగావున్నది చూడు అన్నావుట సుపుత్రి కొంపపీకరా. అని నీకొంప బావుండక పీకుతున్నానేమోనని భయపడి, నీఘనుడు దాశరాజుయెదుట దేవవ్రతుడు ప్రతిజ్ఞ చేసినట్టు భీష్మప్రతిజ్ఞచేశాడద బలవంతగా మతమిప్పించి నట్టు చేశారంటె బావిలో ఆమె శవమైతేలుతుంది అని అరిచింది

వుండమ్మా! నీవంతువచ్చినప్పుడే, గొంతు చించుకోవాలి నువ్వు. నువ్వు క్రాసెగ్జామినరువుగాదు ప్రాసిక్యూటరువుగాదు ఒంటికాలిమీద లెచావే కనీసం న్యాయవాదివన్నాగాదు. వుట్టి వాదివి. అని కంట్రోల్ చేశాడు నిజమైన ప్రాసిక్యూటర్

వరునిమాతాజీ లోపల సంతోషించింది కాని పైకి జాలిగా దీనంగా, అమాయికంగా చూసింది.

లోగడ జతపడిన సంబంధాలు, మాయింటిమీద పడి మేసేపే జతపడినాయి ప్రాసిక్యూటర్ బాబూ న్యాయానిర్ణేతకు తెలియజెప్పండి అత్తెసర్లు పెట్టలేక, చేయలేక మర్యాదగా వుండలేకా నీరసించాను. ఈమర్యాదలకోసం పైవారిని మేపే కొరకు ప్రతీనెలా అప్పేచేశాడు మాయింటాయన. వెరపుతో యేమైనా అన్నానేమోగాని, మరీ అంత అఘాయిత్యానికి తలపడలేదు నేను. అదంతా కల్పన కోరటుకూడా నన్ను యీడవగలిగారంటే సంబంధీకులే గడుగ్గాయిలు. నాసుపుత్రుడు అమాయకుడు. అని మూతి తిప్పితూ జుట్టు ముడివదులైతే మళ్లీదిద్ది సరిగావేసుకుని పమిట ఒద్దుకున్నది.

తరవాత లాప్రకారంగానీ, సంఘాచారప్రకారంగానీ, వియ్యమందని, వియ్యంకుని చేత ప్రమాణం చేయించాడు ప్రాసిక్యూటరు. చిన్నకళ్లు, కనుబొమ్మలుయెత్తు సూదులు గుచ్చుతున్నట్టు చూస్తాడు.

నేరానికి నీవెంతవరకు కారకుడవు? యేమని చెప్పుకుంటావు? ఇంటిపెద్దవుగదూ తంతుజరుపుకోమని స్పెషల్‌పర్మిషన్ యిచ్చే, లేదానీవే యేదోవిధంగా జరిపించవచ్చే. అది ఔదార్యమనిపించుకునేది. ఇపుడేమైందీ. ఒకవిధంగా హత్యానేరంలోకినడిచావు? అన్నాడు పరాశర్.

కొడుకును కన్నందుకు, వాడిని గొప్పవాడిని చేయాలని వాడు రెండు చేతులాసంపాయించాలని" చదివిస్తే, యిదా

నిర్వ్యాకం, నాకంత పెద్దచదువు చెప్పించేవారులేకనే, అవమానాలు కష్టాలు భరిస్తూ వ్యవసాయం మీద ఆధారపడితే, నికరాదాయం అందేదిగాదు. స్వంతవ్యవసాయానికి పెట్టుబడి పెట్టి అగచాట్లు పడుతుండగా, సుపుత్రుడు చదువైపోయి సంపాదనలోకొచ్చాడని సంతోషిస్తుండగా, జ్ఞాతులకంటో విషం నాబిడ్డ మీద పడింది జ్ఞాతికంటోనూ పాముకి పంటోనూవుంటుంది. కాటు వేసింది జ్ఞాతివేశానుగా చేజేతులా యిద్దరువియ్యంకులూ, యిద్దరు వియ్యపరాళ్లూ దగాచేశారు. పిల్లల్ని అంటగట్టి, అన్ని బంద్‌చేసివాళ్లని నాయెదానబెట్టారు. జ్ఞాతికూడా లోగడ నేను చాలా సాయబడ్డాను. దగ్గర్లోనిలబడి సామభూతితో వింటున్న ప్రాసిక్యూటర్ మీదికి వంగి, రహస్యంగా అన్నాడు

మనలో మనం చెప్పకుందాము నీకు రాబడి పెరిగేట్టు చేసింది నేనేగదా అని యింకావంగి యింకా వాల్యూమ్ తగ్గించి అన్నాడు చూలాలు వేరేకులంగాదు. వేరేశాఖగాదు, దూరపు బంధువు మేనగోడలే కోడలుగాతగలడిందని సరిపెట్టుకుందామనుకుంటే, నాయిల్లావి మెహర్బానీకోసం, దాని ముఖప్రీతికోసం శరించాల్సివచ్చింది. లేనిద్వేషం చూపాల్సివచ్చింది. వున్న భూమీ యిల్లూ యిల్లాలిపేర పెట్టి, అది స్త్రీ ధనమని కాపాడాల్సినగతి పట్టింది లోగడ. సంపాదనాలేదు. చావనా. అప్పుపుట్టలేదు. చావనా. అందుకని చూలాలు తల్లి కారెక్టర్ని యెస్సాసిన్‌చేసి, తిట్టుతినకుండా తప్పించుకున్నాను అని కటిక్కిన నోరుమూసుకుని నిరపరాధిలాగా చూస్తూ నిలబడ్డాడు.

పరాశర్ సింపతీతో తల వూపాడు.

తర్వాత బ్రిదలిన్లా ప్రమాణం చేశాడు. లా ప్రకారం యే విధమైన యిన్లాలేకపోయినా మాయమైన గర్భిణీ స్త్రీకుట్రలో తనను యిరికించారే అని బాధపడ్డాడు,

యేమని చెప్పుకుంటావు, ఆర్తిలో వున్న ఆడదానికి సాయపడటం పోయి, ఆమెకు అందాలిసిన సాయం అందకుండా చేశావని అదికు ట్రీనని ఋజువైంది, ఆమె చులకనైందందరికీ, యెవరైనా గుడ్‌సామరిటన్ లా వదిలేసి ధర్మం ఆలోచించు అని మందలిస్తే, నాకేమీ తెలియదు, నన్నెవరూ యాచించలేదు. నాకెవరూ ఆమెపరిస్థితి చెప్పలేదు అనటంలో ఉద్దేశమేమిటీ? కళ్లల్లోకి సూటిగా చూస్తూ తీవ్రవాదిలాగా అడిగాడు ప్రాసిక్యూటర్. అది గద్దింపులాగా వున్నది. నిగ్గదీస్తున్నట్టలేదు.

రహస్యంగా సాయపడదామని ప్రయత్నిస్తుండగా యువరానర్, ఒప్రెగ్నెంట్ వుమన్ మదర్, అనవసరం, వేరే న్యాయవాదితో, కథలల్లి చెప్పి, మాయింటో భాగం వస్తుందనీ. వచ్చేట్టు చేయమనీ, కొంతశాతమిస్తాననీ మొరపెట్టుకున్నది అన్యాయవాది నాఅంతుచూస్తాడు, నాకుబాగా తెలుసువాడు, నాకు కాళ్లూ చేతులూ చల్లబడ్డాయి. దడపుట్టిది. సరీగ్గా యిలాగే కొన్నేళ్లా క్రితం నాతండ్రివేపువారు, మాపెత్తండ్రి ప్రమాదంలోపోగానే, భాగం పంచేయమని, సగంభూములూ, యింటోసగభాగం లాక్కున్నారు, అంతటితో ఆగాక. దురాశతో నా పెత్తండ్రికి తోడబుట్టిన వాడు లేడని ప్రచారం చేసి వాదుపుట్టించి మొత్తం యిల్లూ, భూములూ ఆక్రమించ ప్రయత్నించారు. అప్పుడున్న మేజిస్ట్రేట్ ధర్మాత్ముడు యువరానర్

అంతేగాక మాతం|డిగారి వల్ల ఉపకారం పొందిన వాడు గనక, తమ్ముడుండగానే, ఆస్తి ఆయన కష్టార్జితం అయివుండగా, మొత్తం లాగేగేయాలనిచూచే వారిని, యెందుకు |ప్రాసిక్యూట్ చేయగూడదు, చేసిచూపిస్తా. అనగానే తగ్గి కాళ్ల బేరానికిదిగి సగమే యిప్పించండి అన్నారు అలాగే యీ కొత్తరకం యిన్లా. అంతాలాగేసి, యిల్లు ఆ|కమించి, పెన్నీలెస్‌చేసి, వీధిలో నించోబెట్టబున్నదని, నాకేమీ తెలియదు, మాకేమీచెప్పలేదు అనాల్సించ్చింది యువరానర్.

అంతేగాక ఆసామీయదారి యిన్‌లాను గురించి ఒకవాడు ఉన్నది. డబ్బూ, భూమీలాగేయటంలో సిద్ధహస్తురాలు, దైవానిక్కూడా వెరవదు, డోకడాలూ, చ|కవడ్డీలు కట్టటంలో అందెవేసిన చేయి అలాగే చెప్పారు నాకు ఆమె మిన్నకుండి వుంటే పంపించేవాడినే నేను కుటి|చేయలేదు కు|ట్రలో భాగం లేదు, నేను నిర్దోషిని. అని మొహమంతా చెమటపట్టగా ఉత్తరీయంతో అద్దుకున్నాడు.

తరావాత బోనెక్కింది యెదురుగావచ్చింది మేనమామ వ|మాణం గడ గడా చేశాడు.

ఇదెవరో నామరూపాలులేనిది వేలెడంతలేదు, భూమికి జానెడెత్తునలేదు, నేను నామేనల్లునికి, న వ మ న్మ ధు వల్లె ఉన్నవానికి, దివ్యమైన సంబంధాలు చూస్తుంటే పడగొట్టగలిగింది. వాడిపెత్తిస బుట్టబోర్లించింది. వాడు దాని వలలోపడి, మోహంచే గుడ్డివాడైనాడు. దానికి నాతడాఖా చూపాలి. యేనుగంత యెంపకున్నట్టూ చిన్నప్పుడు చుండు జాతి వారితో, యెలికలవారితో పాములు రి , కొండజాతితో జట్టు

కట్టి వారి విద్యాలు వారు వాడే భాషా దేనికి నేర్చినట్టు? అవి వ్యర్థంగావటం లేదూ అని పొడుచుకొచ్చింది పౌరుషం వశం తప్పింది. ఉత్తరంమీద ఉత్తరం పడేశాడానికి అని వికటంగా నవ్వాడు. కోర్టువారూ నవ్వారు ఆపుకోలేక. ఇంతకుముందు ప్రతివాది మాటలకే నవ్వవస్తే అణిచివుంచారు శ్రోతలు. ప్రాసిక్యూటర్‌కి నవ్వువచ్చింది, పెదాలమీద నవ్వు వాస్తూ అన్నాడు,

ఉత్తరాల్లోని మేటర్ క్లుప్తంగా పలకండి మా కూడా ఆభాషవచ్చివుంటే ఉపయోగపడుతుంది.

ప్రాసిక్యూటరే ప్రోత్సహించాడని పొంగిపోయాడు ప్రతివాది మరి అంతనింద్యగ్రామ్యం మీరు వినలేరేమో సార్! అని మేజస్ట్రిట్ వంక చూస్తే ఆయన నవ్వుమొహమూ ప్రోత్సాహమిచ్చింది ప్రతి వాదికి

కొంచెం ఘాటు తగ్గించి, నాజూగ్గా చెప్తా యువరానర్! నా మేనల్లుని లిచ్‌క్రాఫ్ట్ చేసి లొంగదీసి, నీయిష్టమొచ్చినట్టు ఆడిస్తున్నావు. మాకు వాడి నుండి వచ్చే ఆదాయం పడిపోయింది అంతా నీబొందమీదే పోర్లిస్తున్నాడు సిటీబంద్ లాగా అయింది మావని వాడిని వదిలేసి వెళ్లకపోయావా భజీతుచేస్తాము అని వుత్తరంలోని సారాంశం చెప్పుండగా పున్మాదం ఆవహించి, పరవశించి, డ్రాప్ చేసిన లెటర్స్ లోని భాష పల్లిస్తుంటే కోర్టులో వున్నవారంతో, పోలీసులు, శంత్రోతులు గూడా విరగబడి నవ్వారు ప్రతివాది ఆగంగానే వాదూ ఆగికళ్లు తుడుడుచుకున్నారు

దాంతో తారెత్తి ఆవగలాడి యెటోపోయింది పరకాయ ప్రవేశం చేసిందేమో దానికదీ చాలే నాయెదుట పడివుంటే

దాన్ని చెట్టుకు వేలాడదీసే వాడినీ అని కోపంతో వూగిపోతుంటే యిద్దరు పోలీసులొచ్చి బోనునించి లాక్కెళ్లారు ప్రతివాదిని.

తర్వాత పిసలైన ప్రతివాదీ కుట్రకు లీడరనిపేరు బడిన వాడూ యెదుట నిలబడి బోను పట్టుకున్నాడు.

నేను నిర్దోషిని గొప్పవాడిని నాకేకోశానా ద్రోహబుద్ధిలేదు కోసి చూసినా ద్రోహ చింత లేదు. కనబడదు. ప్రపంచంలోకలా నేనొక్కడినే గొప్పవాడిని అహింసావాదిని. మటు మాయమైనదానిదే తప్పు ఆమెనుకన్నామే నాదే తప్పు మగ వాడు రమ్మని పిలవగానే రావచ్చా? వాళ్లమ్మ దాన్ని కట్టి యిద్దా? నన్ను వంచించి వూబిలోకి దింపాలనే, నాకోగుది బండ మెడకు వేలాడదీయాలనే దురుద్దేశంతో, బ్లాక్‌మెయిల్ చేయనేర్పిన వాళ్లమ్మ, దాన్ని వామీదికితోలేసింది. అని నవ్వుతూ తన నిర్దోషిత్వాని తెలియజెప్పుతూ, వాడులే కుట్ర దారులని చెపుతున్నాడు నవ్వుతూ.

వాడులున్న బోనులోంచి, ఒకవాది ముందుకొచ్చి బోను లోంచి చెయ్యిజాపి అన్నది. ఆవాదిమంచియెరుపు మంచి వయసు. అందం.

అట్లా నన్నూ ఆహ్వానించాడా గొప్పవాడు యువరానర్! వాడిభాషే సంకరభాష. ఆలోచనలూ అంతే. విలౌట్‌సెరిమొనీ నోబడ్డింగ్. నిషిద్ధం ఫర్‌బిడెన్. తర్వాత నాకు తెలియదం టావు సమాజమంతా నన్నే వేలెత్తి చూపుతుంది పురుషుండు చెడదాతనకింత చేటులేదు. అని బుద్ధిచెప్పాను యువరానర్ ఇప్పుడు నవ్వుతున్నాట్టే అప్పుడూ జగన్మోహనంగా నవ్వి

యెదిరించాలి. ప్రపంచాన్నెదిరించాలి స్వామి వివేకానంద గూడా అదే చెప్పాడు బిఫియర్‌లెస్ అన్నా ఉట్టంకించాడు యువరానర్.

నీవంటి వారిని చూచాను, విన్నాను. మనిషిచేజిక్కే వరకే, దానిలో యెదో విశిష్టత గోచరిస్తుంది తల్లి కాబోతున్నదని తెలియగానే, లోపాలు కనబడి లోబోరస్ క్రీచర్‌లాగా కన బడుతుంది మరొక తెలో విశిష్టత గోచరిస్తుంది, దాని పేరు పాదరసం. అదలా యిటూ అటూ పాకుతూనే వుంటుంది, అని సెర్మన్ చదివితే నన్ను వంచించలేక, నవ్వుతూ వెళ్లిపోయాడి కుట్రదారు, నాకజీసకి సెర్మన్‌రాదు, దాని పరిస్థితే బాగా లేదప్పుడు కుట్రలోకినడిచింది. బ్రూటస్‌కి తనను కుట్రలోకి లాగుతున్నారని తెలియదుట. అలా కాన్స్పిరసీలోకి లాగారు బ్రూటస్‌ని. అని చేయిదింపేసి నవ్వటంమానేసి కళ్లుతుడుచుకున్నది వాది.

యేమని చెప్పుతుంటావు? అన్నాడు ప్రాసిక్యూటర్. యెన్ని నిందలు తన నెత్తినెక్కినా నవ్వుతూనే వున్నాడు ప్రతివాది, నేను నిర్దోషినే అంతగా సెరిమొనీ మీద గౌరవమున్నప్పుడు నేను ఆహ్వానించినారా గూడదు తగినవయస్సున్నాది మగవాడి సంగతి తెలియదా? ఒకగొప్పరచయితే అన్నాడు, విలా తెలుసుకుంటుందోగాని ఆడపిల్ల యెనిమిదో యేటే తెలుసుకుంటుంది తెలిసేవచ్చింది. నేను మంచివాడినీ గొప్పవాడినీ గనక యివ్వగలిగినదిచ్చి, సంఘానికి నెరవ్వోకు సంఘం నిన్ను నాదగ్గరకి రాకుండా కాపాడిందా? డాక్టర్ని కన్సల్ట్‌చేయాలి. అదీ నాగరకత. పనికానియ్యి, అని చేతులో చేయివేయించు

కుని, డాక్టరు అడ్రసు వ్రాసియిచ్చి, దుబాయ్‌లో పెద్దజీతం యిచ్చేపుడో, గానికి వెళ్ళాను యువరానర్, నష్టపోయింది నేను నిందపడింది నేను నేరమెక్కడ చేశాను యువరానర్! మాయం కావటమనేదే నేరం. అదే కుట్ర, కుట్ర చేసే యింతమందిని బోనెక్కించింది. నేరస్తు గాక తెలివి తక్కువవని గూడా గాదా యువరానర్! అని నవ్వుతున్నాడు ప్రతివాది

ప్రాసిక్యూటర్‌కి నవ్వాలో యేడవాలో తెలియలేదు. బుర్రగోక్కుంటూ వాదులవేపు చూశాడు.

ఒకవాది ముందుకొచ్చి చేయిజాపి అన్నది.

వాడి మాటతీరే వాడు కుట్రదారని చెపుతున్నది. గెలవలేక, తెన్ను తోచక మాఅమ్మాయి మాయమైంది నేను దానికి వార్నింగిచ్చాను. వాడిరూపం, నవ్వూ చూసి మోసపోయేవు నీకళ్ళను నమ్మకు అవిచెప్పినట్లు వినకు. వాడు పిలిస్తే పెళ్ళకు. పెళ్ళి అసలేచేసుకోకు. చేతనైతే వాడి ప్రాణాలు కొరికేయ్, నీకు అప్ప అయే నాకూతుర్ని స్త్రానంటే, యెకసక్కెమాడాడు పిన్నీ పెద్దా గమనించకుండా వాడినవ్వూ వాడూ.

నీకూతుర్నికూడ ఉంపిపో. దయుగానే చూస్తాను నాకు ఆడపిల్లలంటే ముద్దు సెరిమొనీ పేరుత్తావెందుకూ? నీకైన సెరిమొనీని నీవు గౌరవించావా? సంఘానికి వెరిచావా? డైవోర్సును గౌరవించావా? పెద్దకూతుర్ని డైవోర్సు వేపులాగి, తెప్పించి, నష్టపరిహారంకింద లక్ష లాగావు కొన్నేళ్లు గడవనిచ్చి, అల్లునెందుకురానిస్తున్నావూ! అలాగే అన్ని పనులూ నవవిధానంలో చేయాలి. అని మొంది చేయిచూపాడు. నా మీద వగగూడా కలిపి కుట్రపన్ని ఆశలురేపి మోసగించాడు

మా అమ్మాయిని. తనవారిచేతా యే వగిం వబడింది మా అమ్మాయి. అని కళ్లుతుడుచుకుంటూ వెళ్లిపోయింది.

ప్రాసిక్యూటర్ వాది అయిన తల్లివేపు చూశాడు యేమంటావు? అన్నట్లున్నదా చూపు.

డబ్బూలేదు మనిషీలేడు, పెళ్లీలేదు పెడాలూలేవు, ఆవేశపడి మతిపోయి కూతుర్ని నానామాటలూ అన్నమాట నిజమే బాబూ! అటువంటి పరిస్థితిలో మరొకరైతే ఘాట్‌చేసేవాళ్లేమో. తల్లిని గనక తిట్టి వూరుకున్నా. మాయమౌతుందనుకోలేదు యువరానర్! అని గ్రదమెటిగ్గా భోరుమని యేడుస్తూ బోనులో కూలి స్పృహకోల్పోయింది వాది. ఇద్దరు ఆడపోలీసులొచ్చి మోసుకెళ్లారు వాదిని,

వాదులలోంచి ఒకవాది వచ్చాడు. బక్కగా పొట్టిగా వుంటాడు. స్కోకి గ్రవల్ల నల్లని పెదిమలు. బ్రష్షుమీస౦ దానిలో వేలు దూర్చిగొక్కని మెలిబెడుతూ వుంటాడు. కోర్టంతాకలయ చూశాడు. క్రిష్టడద్దుకున్నాడు మేజిస్ట్రేటునీ, ప్రాసిక్యూటర్నీ చూశాడు.

నేను ముందే వధూవరలకు వార్నింగ్ యిచ్చా యువరానర్! వాళ్లిద్దరిపేర్లూ లింక్‌చేసి, గోడలమీద బొగ్గుతో వ్రాతలు చూడలేక చెరిపించాను.

నీ గ్రేయసికివ్వాటికే చాలామంది బోయ్ఫ్రెండ్సు వున్నారురా వెర్రిమొహమా! నువ్వు గూడా వాళ్లలోజమ అవుతావు ఫూల్! అవశిష్ట యెపూల్ అండ్ హిజ్‌మనీ మస్టపార్ట్ నీ డబ్బంతా గుంజేస్తుందది అని హితబోధచేస్తే చెవినవేసుకున్నాడు గాదు·

దానికి హితము చెప్పాను. వరుసకు సిస్టరే మరి.

వాడు అబద్ధాలరాయుడు కుట్రవన్నగలడు. దగాపడతావు, డబ్బూవదలడు, డబ్బువదలను పెళ్లిచేసుకోను అని వాడిచేత ప్రమాణం చేయించారు భ్రష్టువాతావు. అంటే పెద చెవిని పెట్టింది సిస్టర్. అని యెర్రిగా చూశాడు మీసంలో వేలు దూర్చాడు ఒక్కవాది.

కోర్టుమూసే వేళైంది, తీర్పు వ్రాసేసి చదివేశాడు మాజిస్ట్రేట్ పాతకథేయిది. పాతవెను కొత్తసీసాలో పోసితెచ్చారు అనుకున్నాడు.

దేవకీవసుదేవులు హౌస్ అరెస్టులో వున్నారు. అలాగే మీరంతా ప్రెగ్నెంట్ వుమన్ కనబడేవరకు, వెతికిస్తూనే వున్నారు ప్రభుత్వం, హౌస్ అరెస్ట్‌లో వుండాలి మీ మీద నిఘావుంటుంది వూరివదిలి వెళ్లాల్సివస్తే చెప్పి వెళ్లాలి విదేశం అసలేవెళ్ళరాదు. వీసాలివ్వరాదని మీఅడ్రెసులు ఫోటోలు ఆఫీసులకి పంపటమైపోయింది. అని లేచాడు.

అందరూ లేచారు!

బోనులలోని వారూ దిగిపోసాగారు!

—()—